క్లుప్తంగా

అఖిలపక్షం పార్టీ నాయకుల సమావేశం



మరికల్: మండల కాంప్లెక్స్ భవనంలో మండల అఖిల పక్షం పార్టీల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ కొండన్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండలంలోని 17 గ్రామాలకు సంబంధించిన వార్డు సభ్యుల మహిళల రిజర్వేషన్లను లక్కీ డ్రిప్ ద్వారా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 17 గ్రామ పంచాయతీలో 50 శాతం వార్డులను మహిళలకు రిజర్వేషన్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అఖిలపక్షం పార్టీల నాయకులు పాల్గొన్నారు.

రంగారెడ్డి శిక్షణ కలెక్టర్‌గా వీణ



నారాయణపేట రూరల్ : ఇటీవల విడుదలైన గ్రూప్–1 ఫలితాల్లో డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన నారాయణపేట వాసి ఎస్.వీణకు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో శిక్షణకు కేటాయించారు. ఏడాది పాటు అక్కడ అన్ని విభాగాల్లో శిక్షణ తీసుకోనున్నారు. అనంతరం రాష్ట్రంలోని ఏదేని జిల్లాలో డిప్యూటీ కలెక్టర్‌గా పోస్టింగ్ ఇస్తారు. ఈ క్రమంలో ఇదే బ్యాచ్‌కు చెందిన వింజమూరి శ్రీరామ్ ప్రణీత్, వి.పాణిరాజ్‌లను శిక్షణ నిమిత్తం నారాయణపేట కలెక్టరేట్‌కు కేటాయించారు.

పేట వాసికి అవార్డు అందించిన సీఎం



నారాయణపేట రూరల్: సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నారాయణపేట వాసి అవార్డు అందుకున్నారు. జిల్లా కేంద్రానికి చెందిన బొంత రాహుల్ ఐటీడీఏ భద్రాచలం పీఓగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అక్కడి ట్రైబల్ మ్యూజియాన్ని అద్భుతంగా తీర్చిదిద్ది పర్యాటకులను విశేషంగా ఆకర్షించేందుకు కృషి చేశారు. దీనికి గాను 2025 సంవత్సరానికి టూరిజం ఎక్స్ లెన్స్ అవార్డు అందుకున్నారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేకంగా అభినందించారు.

డిప్యూటి కలెక్టర్‌గా రవితేజ

కోస్గి రూరల్: గుండుమాల్ మండల కేంద్రానికి చెందిన బొర్రా రవితేజ ఇటీవల విడుదలైన గ్రూప్–1 ఫలితాల్లో 164 ర్యాంకు సాధించి డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికయ్యాడు. ఇతను విద్యాభ్యాసమంతా పాలమూరు జిల్లాలో కొనసాగగా, ఇంటర్ శ్రీ చైతన్య కళాశాలలో , డిగ్రీ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో చదివాడు. 2022 నుంచి సివిల్స్‌కు ప్రిపేర్ అవ్వగా ప్రస్తుతం డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికవడంతో కుటుంబసభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు

నారాయణపేట టౌన్: పట్టణంలో 21వ వార్డులోని కూరాగాయల మార్కెట్, గోపాల్ పేటలో కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షుడు వెంకటయ్య స్పీడ్ బ్రేకర్లు వేయించారు. కూరాగాయాల మార్కెట్ వద్ద వాహనాల రద్దీ అధికంగా ఉండడంతో ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉన్నందున స్పీడ్ బ్రేకర్లను వేయించినట్లు తెలిపారు. వాహనదారులు కూడా వాహనాలను వేగంగా నడపకుండా రోడ్డు భద్రత నిబంధనలను పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు.

కొండలక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి



ఊట్కూరు: మండలంలోని బిజ్వార్ గ్రామంలో శనివారం ఘనంగా కొండలక్ష్మణ్ బాపూజి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అరిపించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా నాయకులు మహేష్‌గౌడ్ మాట్లాడుతూ బడుగుబలహీన వర్గాల అభ్యున్నతి కోసం కొండలక్ష్మణ్ ఎనలేని కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు.

కొండా లక్ష్మణ్ సేవలు మరవలేనివి

ధన్వాడ: మాజీ మంత్రి కొండాలక్ష్మణ్‌బాపూజీ జయంతి వేడుకలను మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా మండల కేంద్రంలోని శ్రీభక్తమర్కండేయ స్వామి దేవాలయంలో ఆయన చిత్రపటాన్ని ఉంచి నివాళి అర్పించారు.

'స్థానిక' రిజర్వేషన్లు ఖరారు



సాక్షి నెట్‌వర్క్: రాష్ట్రంలో త్వరలోనే స్థానిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు ఖరారు చేసింది. ఈ మేరకు పంచాయతీ రాజ్ శాఖ సర్పంచులు, ఎంపీటీసీల స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు చేసింది.

నారాయణపేట మండలం (సర్పంచ్‌లు)

నారాయణపేట మండలంలో మేకహన్మాన్‌తండా, బోయిన్‌పల్లితండా, ఊటకుంటతండా– ఎస్టీ జనరల్, పిల్లిగుండ్లతండా, మీదితండా, వందర్‌గుట్టతండా–ఎస్టీ మహిళ, కొల్లంపల్లి, తిర్మలాపూర్–ఎస్సీ జనరల్, అమ్మిరెడ్డిపల్లి, బోయిన్‌పల్లి–ఎస్సీ మహిళ, కోటకొండ, అభంగాపూర్, ఎక్లాస్‌పూర్, పేరపళ్ళ, జలాల్‌పూర్–బీసీ జనరల్,బొమ్మన్‌పాడు, శేర్నపల్లి, జాజాపూర్, బండగొండ– బీసీ మహిళ, శ్యాసన్‌పల్లి, లప్పిరెడ్డిపల్లి, లక్ష్మీపూర్, సింగారం, అప్పక్‌పల్లి–జనరల్, అంత్వార్, చిన్నజట్రం, బైరంకొండ, లింగంపల్లి–ఓపెన్ మహిళ.

ఎంపీటీసీలు..

జాజాపూర్ 1– జనరల్(మహిళ), శాసన్‌పల్లి– జనరల్(మహిళ), కొటకొండ1–బీసీ, కొటకొండ2– జనరల్ , బొమ్మన్‌పాడ్– ఎస్సీ, అప్పిరెడ్డిపల్లి– బీసీ, కొల్లంపల్లి1 –బీసీ(మహిళ). చిన్నజట్రం– ఎస్సీ, బండగొండ– బీసీ, అభంగపూర్– ఎస్టీ, సింగారం –ఎస్సీ(మహిళ), జాజాపూర్2– బీసీ(మహిళ), బైరంకొండ– బీసీ, పేరపళ్ల– జనరల్, తిర్మాలపూర్– ఎస్సీ(మహిళ), బోయిన్‌పల్లి– ఎస్టీ(మహిళ), కొల్లంపల్లి– జనరల్.

కొత్తపల్లి సర్పంచ్ రిజర్వేషన్..

గోకుల్‌నగర్(బీసీజనరల్), గొర్లోనిబాయి (బీసీ జనరల్), కిసన్‌నగర్(బీసీ జనరల్), ఎక్మామేడ్ (బీసీ జనరల్), దుప్పడిగట్టు (బీసీ జనరల్), మన్నాపూర్(బీసీ జనరల్), లింగాల్‌చేడ్(జనరల్), నిడ్జింత(జనరల్), కొత్తపల్లి (జనరల్), అల్లీపూర్(జనరల్), భూనీడు (ఎస్సీ జనరల్), పెద్దాపూర్(ఎస్సీ జనరల్), నందిగామ (ఎస్టీ జనరల్), తిమ్మారెడ్డిపల్లి(జనరల్), కొత్తపల్లి తండా (ఎస్టీ జనరల్), వాల్యానాయక్ తండా (ఎస్టీ జనరల్).

ఎంపీటీసీలు..

దుప్పట్‌ఘాట్–బీసీ, నిడ్జింత–బీసీ (మహిళ), గోకూల్‌నగర్–జనరల్, భూనేడ్–ఎస్సీ, కొత్తపల్లి–ఎస్టీ.

మరికల్ (సర్పంచు)

పల్లెగడ్డ జనరల్ మహిళ, మాధవరం జనరల్, తీలేర్ ఎస్సీ, ఎలిగండ్ల బీసీ, మరికల్ ఎస్సీ, పూసల్‌పహాడ్ బీసీ, చిత్తనూర్ బీసీ, పెద్దచింతకుంట ఎస్సీ మహిళ, ఎక్లాస్‌పూర్ జనరల్, కన్మనూర్ బీసీ మహిళ, రాకొండ బీసీ మహిళ, పస్పుల బీసీ, జిన్నారం బీసీ మహిళ, వెంకటాపూర్ జనరల్ మహిళ, అప్పంపల్లి జనరల్ మహిళ, ఇబ్రహీంపట్నం జనరల్, బూడెగాని తండా– ఎస్టీ.

ఎంపీటీసీలు...

మాధవరం జనరల్ మహిళ, మరికల్ 1వ స్థానం బీసీ మహిళ, మరికల్ 2వ స్థానం జనరల్, మరికల్ 3వ స్థానం జనరల్, తీలేర్ ఎస్సీ మహిళ, ఎలిగండ్ల ఎస్సీ, చిత్తనూర్ బీసీ మహిళ, పెద్దచింతకుంట బీసీ, పూసల్‌పహాడ్ బీసీ, జిన్నారం–ఎస్టీ, కన్మనూర్–బీసీ.

మాగనూర్ (సర్పంచు)

నేరడుగోమ్‌దొడ్డి– మహిళ జనరల్, ఓబ్లాపూర్–మహిళ జనరల్, తాళంకెరి– మహిళ, గురార్‌లింగంపల్లి–జనరల్, మందిపల్లి–బీసీ, కొత్తపల్లి –బీసీ మహిళ, వడ్వాట్–బీసీ, వర్కూర్–బీసీ, మాగనూర్– బీసీ మహిళ, ఉజేల్లి–బీసీ కోల్పోరు–ఎస్సీ, నేరడుగోమ్– ఎస్సీ మహిళ, అడవిసత్యవార్ –ఎస్సీ మహిళ, పర్మన్‌దొడ్డి–ఎస్సీ, బైరంపల్లి–జనరల్, అమ్మపల్లి– జనరల్‌కు కేటాయించారు.

ఎంపీటీసీలు... కొత్తపల్లి–జనరల్, మందిపల్లి –బీసీ, వడ్వాట్–జనరల్(మహిళ), కొల్పూర్– బీసీ, వర్కూర్–జనరల్, మాగనూర్–బీసీ(మహిళ), నేరడ్‌గాం–ఎస్సీ.

నర్వ మండలం

సర్పంచులు.. కొత్తపల్లి–జనరల్, నాగిరెడ్డిపల్లి–జనరల్ మహిళ, బెక్కర్‌పల్లి–జనరల్, జంగంరెడ్డిపల్లి–జనరల్ మహిళ , యల్లంపల్లి–బీసీ మహిళ, సిపూర్–ఎస్సీ జనరల్, ఉందెకోడ్–జనరల్, జకనపల్లి–బీసీ మహిళ, కల్వాల్–బీసీ మహిళ, రాంపూర్–బీసీ జనరల్, పెద్దకడ్మూర్–బీసీ జనరల్, రాయికోడ్–బీసీ జనరల్, యాంకి–జనరల్ మహిళ, లక్కిర్‌దొడ్డి–జనరల్ మహిళ, రాజుపల్లి–బీసీ మహిళ, నర్వ–బీసీ జనరల్, లంకాల–జనరల్, కుమార్‌లింగంపల్లి–ఎస్‌సి మహిళ, పాతర్‌చెడ్–ఎస్సి జనరల్ స్థానాలను రిజర్వేషన్‌లను ఎంపిక చేశారు.

ఎంపీటీసీలు.. ఉందెకోడ్– జనరల్ (మహిళ), యాంకి– జనరల్, రాయికోడ్– బీసీ(మహిళ), కల్వాల్ –ఎస్సీ, పెద్దకడ్మూర్– బీసీ(మహిళ), రాంపూర్– బీసీ, నర్వ–బీసీ, లంకాల– ఎస్సీ, పాతర్‌చేడ్–జనరల్.

ధన్వాడ సర్పంచు రిజర్వేషన్లు..

ధన్వాడ బీసీ–మహిళ, మంత్రోనిపల్లి జనరల్, పాతపల్లి జనరల్–మహిళ, కంసాన్‌పల్లి జనరల్, ఎంనోనిపల్లి బీసీ–జనరల్, కొండ్రోన్‌పల్లి బీసీ–జనరల్, చర్లపల్లి బీసీ–మహిళ, రాంకిష్టాయిపల్లి ఎస్టీ–జనరల్, మందిపల్లి బీసీ–జనరల్, గున్ముక్ల బీసీ–మహిళ, కిష్టాపూర్ ఎస్సీ–మహిళ, హన్మన్‌పల్లి జనరల్–మహిళ, కొండపూర్ ఎస్సీ–జనరల్, గోటూర్ ఎస్సీ–జనరల్, బుడ్డమర్రితండా ఎస్టీ–మహిళ, చికర్లగడ్డతండా ఎస్టీ–మహిళ, దుడుగుతండా ఎస్టీ–జనరల్, మడిగేలముల్లతండా ఎస్టీ–మహిళ, మందిపల్లి పాతతండా ఎస్టీ–జనరల్, తొలగుట్టతండా ఎస్టీ–జనరల్

ఎంపీటీసీలు..

ధన్వాడ–01 బీసీ జనరల్, ధన్వాడ–02 బీసీ జనరల్, ధన్వాడ–03 జనరల్, గున్ముక్ల ఎస్సీ–మహిళ, కృష్ణాపూర్ బీసీ–జనరల్, గోటూర్ బీసీ–జనరల్, చర్లపల్లి ఎస్టీ మహిళ, కొండాపూర్ ఎస్సీ, రాంకిష్టాయిపల్లి బీసీ–జనరల్, మందిపల్లి– ఎస్టీ, హన్మన్‌పల్లి– జనరల్ మహిళ

కోస్గి మండలం..(సర్పంచ్‌లు)

ముంగిమళ్ళ–జనరల్, బిజ్జారం–జనరల్, కడంపల్లి–జనరల్, చంద్రవంచ–జనరల్ మహిళ, సర్జఖాన్‌పేట–జనరల్ మహిళ, తోగాపూర్–బీసీ(జనరల్), మీర్జాపూర్–బీసీ(జనరల్), ముశ్రీఫా–బీసీ(జనరల్), ముక్తిపాడ్–బీసీ(మహిళ), బొల్వోన్‌పల్లి–బీసీ(మహిళ), పీసీ తండా–బీసీ(మహిళ), చెన్నారం, కొత్తపల్లి–ఎస్సీ–జనరల్, నాచారం ఎస్సీ–మహిళ

ఎంపీటీసీలు.. చంద్రవంచ–జనరల్(మహిళ), సర్జఖాన్‌పేట్–జనరల్, చెన్నారం–ఎస్సీ, మిర్జాపూర్–బీసీ, తోగపూర్– బీసీ(మహిళ) , ముస్రిఫా–బీసీ.

కృష్ణ సర్పంచు రిజర్వేషన్లు..

కృష్ణ మండలంలో ఖాన్‌దొడ్డి–జనరల్, కృష్ణ–జనరల్, మురహరదొడ్డి–జనరల్ మహిళ, గురుజల్–బీసీ(మహిళ), హిందూపూర్–జనరల్ (మహిళ), ముడుమాల్– జనరల్, తంగడిగి–ఎస్సీ, కున్సి–బీసీ (మహిళ), గుడెబల్లూర్–బీసీ, ఆలంపల్లి–బీసీ (మహిళ), ఐనాపూర్–బీసీ, కుసుమూర్తి–బీసీ, చేగుంట– జనలర్ (మహిళ).

ఎంపీటీసీలు

గుడెబల్లూర్1–బీసీ(మహిళ), గుడేబల్లూర్2–బీసీ, హిందూపూర్–జనరల్, మూడుమాల్–జనరల్, కున్సి– జనరల్(మహిళ), తంగిడి–ఎస్సీ, చెగుంట– బీసీ

మక్తల్ సర్పంచు రిజర్వేషన్లు..

అంకేన్‌పల్లి–బీసీ మహిళ, అనుగొండ– ఎస్సీ మహిళ, భగవాన్‌పల్లి– బీసీ మహిళ, భూత్పుర్–జనరల్ మహిళ, చిన్నగోప్లాపూర్– బీసీ మహిళ, చిట్యాల– జనరల్ మహిళ, దాదాన్‌పల్లి–బీసీ, దాసర్‌దొడ్డి–జనరల్, గడ్డంపల్లి–బీసీ, గొలపల్లి–జనరల్ మహిళ, గుడిగండ్ల–బీసీ, గుర్లపల్లి –జనరల్, జక్లేర్–బీసీ మహిళ, జౌళపూర్– బీసీ మహిళ, కాచ్‌వార్–బీసీ మహిళ, కర్ని–జనరల్, కాట్రెవ్‌పల్లి –బీసీ , ఖానపూర్–మహిళ జనరల్, కొండదొడ్డి–ఎస్సీ , లింగంపల్లి–జనరల్, మాదన్‌పల్లి–బీసీ, మాద్వార్– జనరల్ మహిళ, మంతన్‌గోడ్– జనరల్, ముస్లాయిపల్లి–జనరల్, ముస్లిపల్లి–జనరల్, నర్సిరెడ్డిపల్లి–ఎస్సీ, పంచ,దేవ్‌పాడు–ఎస్సీ, పంచలింగాల–జనరల్ మహి , పారేవుల'–ఎస్సీ మహి, పస్పుల–ఎస్సీ మహిళ, రుద్రసముద్రం –జనరల్ మహిళ, సామాన్‌పల్లి– బీసీ మహిళ, సంగంబండ –బీసీ మహిళ, సత్యవార్–జనరల్ మహిళ, సోమేశ్వర్‌బండ–జనరల్, టెకులపల్లి–బీసీ, ఉప్పర్‌పల్లి–బీసీ, వనాయికుంట–ఎస్సీ, యర్నాన్‌పల్లి–బీసీ.

ఎంపీటీసీలు.. కర్ని–జనరల్(మహిళ), కాచ్‌వార్–బీసీ, రుద్రాసముద్రం–జనరల్, లింగారెడ్డిపల్లి–బీసీ, అనుగొండ –జనరల్, చిట్యాల–జనరల్(మహిళ), మద్వార్ –ఎస్సీ, సత్యావార్–బీసీ, జక్లేర్– జనరల్, గుడిగండ్ల–ఎస్సీ, కాట్రేవ్‌పల్లి–బీసీ, ముస్లాయపల్లి–బీసీ, మంతోన్‌గోడ్–బీసీ, సంగంబండ–జనరల్(మహిళ), పంచదేవ్‌పహాడ్–ఎస్సీ(మహిళ).

మద్దూరు మండలం

సర్పంచు రిజర్వేషన్లు ..

అచ్చంపల్లి– జనరల్ (మహిళ), అప్పిరెడ్డిపల్లి–జనరల్ (మహిళ), చింతల్‌దిన్నే– జనరల్ చెన్నారెడ్డిపల్లి–బీసీ, మోమినాపూర్–బీసీ (మహిళ), దోరేపల్లి–జనరల్, నందిపాడ్–జనరల్, ఖాజీపూర్–ఎస్సీ, జాధరావ్‌పల్లి–ఎస్సీ, పర్సపూర్–ఎస్సీ (మహిళ), దమ్‌గాన్‌పూర్–బీసీ(మహిళ), నాగిరెడ్డిపల్లి–బీసీ (మహిళ), పల్లెర్ల–బీసీ, లక్కయిపల్లి–బీసీ, పెదిరిపాడ్–ఎస్టీ, చెన్వార్–బీసీ, పల్లెగడ్డతండా–జనరల్ (మహిళ), హన్మనాయక్‌తండా–ఎస్టీ, చంద్ర్యనాయక్‌తండా–ఎస్టీ (మహిళ), జాధరావ్‌పల్లితండా–ఎస్టీ, దామ్లతండా–ఎస్టీ (మహిళ), మేడికుంటతండా–ఎస్టీ, పోర్లకుంటతండా– ఎస్టీ (మహిళ), సీత్యానాయక్‌తండా– ఎస్టీ (మహిళ)

ఎంపీటీసీలు..అప్పిరెడ్డిపల్లే–జనరల్, దోరెపల్లి–జనరల్, ఖాజీపూరం–ఎస్సీ(మహిళ), నందిపాడ్– ఎస్టీ(మహిళ), దమగ్నపురం– బీసీ(మహిళ), మోయినాపూర్– బీసీ, పెదిరిపాడ్–ఎస్సీ, చింతల్‌దిన్నే– బీసీ(మహిళ), పల్లెర్ల– ఎస్టీ, హన్మనాయక్ తాండ–బీసీ.

దామరగిద్ద సర్పంచు రిజర్వేషన్‌లు

మండలంలోని యల్సాన్‌పల్లి–జనరల్, బాపన్‌పల్లి–జనరల్, దేశాయ్‌పల్లి–జనరల్, కాన్‌కుర్తి–జనరల్, గడిముస్కన్‌పల్లి–జనరల్ మహిళ, కంసాన్‌పల్లి–జనరల్ మహిళ, మద్దెల్‌బీడ్–జనరల్ మహిళ, వత్తుగుండ్ల–జనరల్ మహిళ, సర్జాపూర్–బీసీ మహిళ, కందెన్‌పల్లి–బీసీ జనరల్, దామరగిద్ద–బీసీ జనరల్, పిడెంపల్లి–ఎస్సీ జనరల్, సజనాపూర్–ఎస్సీ జనరల్, అయ్యవారిపల్లి–బీసీ మహిళ, మొగుల్‌మడ్క–ఎస్సీ మహిళ, లోకూర్తి–బీసీ, అన్నసాగర్–ఎస్సీ మహిళ, వితలపూర్–ఎస్సీ జనరల్, చాకలోన్‌పల్లి–బీజీ జనరల్, ఉల్లిగుండం–బీసీ మహిళ, మల్‌రెడ్డిపల్లి–బీసీ మహిళ, ఆశన్‌పల్లి–బీజీ జనరల్, గత్ప–బీసీ మహిళ, లింగారెడ్డిపల్లి–బీసీ జనరల్, క్యాతన్‌పల్లి–జనరల్, ఉడ్మల్‌గిద్ద–జనరల్, ముస్తాపేట్–జనరల్ మహిళ, దామరగిద్ద తండా–ఎస్టీ జనరల్, వత్తుగుండ్ల తండా–ఎస్టీ జనరల్, సుద్దబండ తండా–ఎస్టీ మహిళకు రిజర్వు చేయబడ్డాయి.

ఎంపీటీసీ..

మొగుల్‌మడ్క–ఎస్టీ, మల్‌రెడ్డిపల్లి–ఎస్సీ, అన్నసాగర్–ఎస్సీ, వితలపూర్–ఎస్సీ, కంసాన్‌పల్లి–బీసీ మహిళ, మద్దెల్‌బీడ్–బీసీ, గడిముస్కన్‌పల్లి–బీసీ, లోకూర్తి–బీసీ మహిళ, వత్తుగుండ్ల–బీసీ మహిళ, క్యాతన్‌పల్లి– బీసీ, సజనాపూర్–బీసీ, బాపన్‌పల్లి–జనరల్, దామరగిద్ద–1 జనరల్, లోకూర్తి– జనరల్ మహిళ, దామరగిద్ద–2 జనరల్ మహిళకు రిజర్వు చేయబడ్డాయి.

గుండుమాల్ సర్పంచు రిజర్వేషన్లు..

హన్మాన్‌పల్లి, సారంగరావుపల్లి (జనరల్), భక్తిమళ్ల (జనరల్–మహిళ), గుండుమాల్, బోగారం, అమ్లికుంట్ల (బీసీ–జనరల్), వీరారం, కొమ్మూర్ (బీసీ–మహిళ), బలభద్రాయపల్లి (ఎస్సీ–జనరల్), ముదిరెడ్డిపల్లి (ఎస్సీ–మహిళ), పెద్దతండా, అప్పాయపల్లి (ఎస్టీ–జనరల్), కుమ్మరికుంట తండా– ఎస్టీ–మహిళకు కేటాయించారు.

ఎంపీటీసీలు...గుండుమాల్1– బీసీ(మహిళ), గుండుమాల్2–బీసీ, బోగారం–బీసీ, కొమ్మూర్– జనరల్, బలాబద్రాయిపల్లి– ఎస్సీ, అమిన్‌కుంట్ల– ఎస్టీ.

ఊట్కూర్ మండలం

సర్పంచులు..ఎర్గాట్‌పల్లి–జనరల్(మహిళ), నాగిరెడ్డిపల్లి–జనరల్, కొత్లప్లి–జనరల్, మల్లేపల్లి– జనరల్, ఊట్కూర్–జనరల్ మహిళ, ఎడివెళ్లి–బీసీ, నిడుగుర్తి–బీసీ, పగిడిమారి–బీసీ, తిప్రాస్‌పల్లి– బీసీ(మహిళ), మొగ్దంపూర్–బీసీ, వల్లంపల్లి–బీసీమహిళ, బిజ్వార్–ఎస్సీ, చిన్నపొర్ల–బీసీ, అవుసలోనిపల్లి–బీసీ బహిళ, పూలిమామిడి–ఎస్సీ మహిళ, ఎద్దపొర్ల–బీసీ మహిళ, లక్ష్మంపల్లి–జనరల్ మహిళ, అమిన్‌పూర్–ఎస్సీ మహిళ, కొల్లూర్–ఎస్సీ, సంస్థపూర్–జనరల్, పెద్దజట్రం–జనరల్ మహిళ, ఓబ్లాపూర్–జనరల్, తిమ్మారెడ్డిపల్లి–ఎస్టీ.

ఎంపీటీసీలు..ఊట్కూర్1–జనరల్, ఊట్కూర్ 2–జనరల్,ఊట్కూర్ 3–జనరల్(మహిళ), పూలిమామిడి 1–జనరల్(మహిళ) పూలిమామిడి2–బీసీ, ఎడివెళ్లి–జనరల్, చిన్నపొర్ల బీసీ(మహిళ),పగిడిమారి–బీసీ, అవుసలోనిపల్లి–బీసీ, తిప్రాస్‌పల్లి–బీసీ,బిజ్వార్–ఎస్సీ,నిడుగుర్తి–బీసీ (మహిళ), పెద్దపొర్ల– బీసీ(మహిళ), కొల్లూర్–ఎస్సీ, పెద్దజట్రం–జనరల్(మహిళ), అమీన్‌పూర్–ఎస్సీ(మహిళ).

నిండిన వాగులు.. నిలిచిన రాకపోకలు



చెరువు నిండి అలుగు పారుతున్న యాంకి ఊర చెరువు



కొత్తపల్లి-భూనీడు వాగులో కొటుకుపోయిన తాత్కాలిక వంతెన

కొత్తపల్లి: మండలంలోని వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. నిడ్జింత– మద్దూరు మధ్యలో, కొత్తపల్లి–భూనీడు మధ్యలో వాగులపై బ్రిడ్జి నిర్మాణాలు కొనసాగుతుండటంతో వాహనాల రాకపోకలకు తాత్కాలిక వంతెన నిర్మాణాలు నిర్మించారు. మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగుల్లో వరద పోటెత్తతడంతో తాత్కాలిక వంతెనలు కొట్టుకుపోయాయి. దీంతో మద్దూరు, నారాయణ పేట జిల్లా జిల్లా కేంద్రానికి రాకపోకలు స్తంభించాయి.

దెబ్బతిన్న తాత్కాలిక వంతెనలు

మరికల్: మండలం భారీ వర్షాల కారణంగా రైల్వే అండర్ బ్రిడ్జి కింద వరదనీరు చేరడంతో ఇబ్రహీం పట్నంకు రాకపోకలు నిలిచిపోయ్యాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల వాగులు, వంకలు పొంగిపొర్లడంతో రహదారులపైకి వరద రావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారీ వర్షాలు వచ్చిన ప్రతిసారి రైల్వే అండర్ బ్రిడ్జి కింద నీరు నిలిచి ఇబ్బందులు తప్పడం లేదని అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

చెరువులకు జలకళ

నర్వ: మండలంలోని ప్రధాన చెరువులు, కుంటలు పూర్తిగా నిండుకున్నాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు దాదాపు 20కి పైగా ప్రధాన చెరువులు, 25కు పైగా కుంటలకు జలకళ సంతరించుకుంది. మండలవ్యాప్తంగా ప్రధానంగా పత్తి, కంది పంటలు సాగు చేయగా నీట మునిగిపోవడంతో రైతులు అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో..



శ్రీశివలింగేశ్వర ఆలయం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు, యువతులు

నారాయణపేట రూరల్: తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ వేడుకలు నిలుస్తాయని అక్క మహాదేవి మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు మల్లికార్జునమ్మ అన్నారు. పట్టణంలోని శ్రీశివలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం రాత్రి లింగాయత్ మహిళలు నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజలు చేసి బతుకమ్మ పాటలకు పాటపోటీగా చేసిన కోలాటం, నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అక్క మహాదేవి భక్తులు, లింగాయత్ సమాజం మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ వేడుకలు

నారాయణపేట టౌన్: జిల్లా కేంద్రంలోని శ్రీ వేద సరస్వతి జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఆర్ గార్డెన్‌లో శనివారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి బతుకమ్మను అందంగా పేర్చారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు బతుకమ్మ పాటలకు ఆడి పాడారు. తదనంతరం బతుకమ్మను జల ప్రవేశం చేశారు. అంతకు ముందు కళాశాల ప్రిన్సిపల్ బతుకమ్మ విశిష్టతను విద్యార్థులకు వివరించారు.



వేద జూనియర్ కళాశాలలో..

కోస్గి: పట్టణంలో బతుకమ్మ వేడుకలను వైభవంగా జరుపుకొన్నారు. రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలో పలువురు మహిళలు, యువతులు తీరొక్క పూలతో అందంగా అలంకరించి కోలాటాలు, బతుకమ్మ పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో బతుకమ్మలను ఊరేగించారు.

జిల్లా సదస్సును విజయవంతం చేయాలి

మద్దూరు/దామరగిద్ద: సంయుక్త కిసాన్ మోర్చా అధ్వర్యంలో ఈ నెల 30న జిల్లా కేంద్రంలో నిర్వహించే రైతు జిల్లా సదస్సును విజయవంతం చేయాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు పట్టణంలో శనివారం కరపత్రాలు విడుదల చేశారు. సంఘం డివిజన్ కార్యదర్శి నర్సింములు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాల వల్ల దేశంలోని వ్యవసాయ రంగం పూర్తిగా సంక్షోభానికి గురవుతుందని, వెంటనే ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరలను అమలు చేయాలని, అలాగే పత్తిపై ఉన్న దిగుమతి సుంకాన్ని 11 శాతం తొలగించడంపై దేశ పత్తి రైతుకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. వెంటనే స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయడంతో పాటు పత్తికి కనీస మద్దతు ధర రూ.10,775 చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాస్‌లైన్ పార్టీ నాయకులు కిరణ్, నర్సింములు, వెంకటప్ప, హనుమప్ప, రాములు, కృష్ణ, అంజిలప్ప, మల్లేష్ పాల్గొన్నారు.



కరపత్రం విడుదల చేస్తున్న అఖిల భారత ఐక్య రైతు సంఘం నాయకులు

లలితా త్రిపురసుందరిదేవిగా అమ్మవారు



నర్వ వెంకటేశ్వరస్వామి ఆలయంలో దుర్గమాతకు మంగళహారతులు ఇస్తున్న మహిళలు

నారాయణపేట టౌన్: జిల్లా కేంద్రంలో శరన్నవరాత్రి ఘనంగా కొనసాగుతున్నాయి. శనివారం అమ్మవారు లలితా త్రిపుర సుందరిదేవిగా దర్శనమిచ్చింది. అలాగే శ్రీ సంత్ మత మూల మహా సంస్థానం శక్తి పీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలలో తెలుగు సీరియల్ నటి కుమారి పూజిత రెడ్డి విచ్చేసి సూక్త హోమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. తదనంతరం మహానివేదన సమర్పణ చేసి మంగళహారతి అందించారు.

మరికల్: దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు శనివారం భక్తులకు లలిత త్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా వాసవి కన్యాకపరమేశ్వరీ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

కోస్గి: దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం లలితా త్రిపుర సుందరీదేవిగా అమ్మవారు పూజలందుకున్నారు. భక్తులు అమ్మవారికి చీరతో పాటు , రవ్వ కేసరి, కట్టె ఎపొంగలితో నైవేద్యం సమర్పించారు. మున్నూర్ వీధిలో పురోహితులు అమరలింగస్వామిలు వేద మంత్రోచ్చరణల మధ్య అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు.

ఊట్కూరు: నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని బిజ్వార్ అంబత్రయ క్షేత్రంలో శనివారం అమ్మవారు భక్తులకు కాత్యాయనీ మాతగా దర్శనమిచ్చారు. శ్రీమహాకాలి, శ్రీమహాలక్ష్మీ, శ్రీమహాసరస్వతీ ముగ్గురమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చండీహోమం, అభిషేకాలు తదితర ప్రత్యేక పూజలు జరిపించారు.

నర్వ: మండలంలోని నర్వ, లంకాల,పెద్దకడ్మూర్, ఎల్లంపల్లి, బెక్కర్‌పల్లి, రాంపూర్ గ్రామాలతో పాటు ఆయా గ్రామాల్లో నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అమ్మవారు లలితాదేవిగా దర్శనమిచ్చారు. రాత్రి వేళల్లో దుర్గ మండపాల వద్ద మహిళలు బతుకమ్మ కోలాటాలు, బొడ్డెమ్మలతో అలరించారు.

మద్దూరు: మండలంలోని కన్యకాపరమేశ్వరీ అలయంలో దేవి నవరాత్రుల్లో భాగంగా వాసవి మాతను శాకాంబరి దేవిగా అలంకరించి ఆర్య వైశ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పల్లకిసేవా, సామూహిక కుంకుమార్చన జరిపించారు.



మద్దూరులో పల్లకి సేవ నిర్వహిస్తున్న భక్తులు

మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

దామరగిద్ద: మండలంలోని ఆశన్‌పల్లి గ్రామంలో శనివారం చేపట్టిన ఆలయ పున: నిర్మాణ పూజ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.రాజేందర్‌రెడ్డి ఆయన కుమారుడు ఎస్ అమృత్‌రెడ్డిలు పాల్గొన్నాడు. ముందుగా ఎమ్మెల్యేకు ఘనంగా సత్కరించిన అర్చకులు అనంతరం గ్రామ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చరణల మధ్య పూజలు నిర్వహించారు.తర్వాత తీర్థప్రసాదాలు అందజేశారు. నవరాత్రి ఉత్సవాల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొనేందుకు ఆహ్వానించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



అలంకరణలో అమ్మవారు

అక్రమంగా తరలిస్తున్న రేషన్‌బియ్యం పట్టివేత

కొత్తకోట రూరల్: రేషన్‌బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఓ వాహనాన్ని కొత్తకోట పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా పట్టుబడ్డ ఘటన చోటు చేసుకున్నది. ఏపీ రాష్ట్రం కర్నూల్‌జిల్లా, ప్యాపిలి మండలం, కాలచర్ల గ్రామానికి చెందిన జెల్లు తిమ్మరాజు బొలేరో వాహనంలో బియ్యాన్ని తరలిస్తుండగా శనివారం తెల్లవారుజామున కొత్తకోట పోలీసులు అమడబాకుల గ్రామ స్టేజీ ఎన్‌హెచ్44 పై పెట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో వాహనాన్ని ఆపి పత్రాలను, లోడ్ వివరాలను అడుగగా ఎలాంటి పత్రాలు చూపకపోవడంతో పాటు లోడ్‌కు సంబంధించిన అనుమతులు లేకపోవడంతో స్టేషన్‌కు తరలించారు. అనంతరం సివిల్ సప్లయర్స్ అధికారులకు సమాచారం అందించారు. స్టేషన్‌కు చేరుకున్న పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్ దుబ్బాక పరమేష్ వాహనంలో బియ్యాన్ని పరిశీలించి రేషన్ బియ్యంగా నిర్ధారించారు. వాహనంలోని 50 బస్తాల బియ్యాన్ని ఎంఎల్ఎస్ స్టాక్ పాయింట్‌కు తరలించి, వాహనాన్ని పోలీసులకు అప్పగించినట్లు డీటీ తెలిపారు.